ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

ప్రచారంలో పాల్గొన్న వద్దిరాజు, సండ్ర

కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

సత్తుపల్లి టౌన్, మే 8 : మాయమాటలు చెప్పి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఖమ్మం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సత్తుపల్లి పట్టణంతోపాటు మండలంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి సుడిగాలి ప్రచారం నిర్వహించారు. తొలుత పట్టణంలోని 1 నుంచి 23 వార్డులకు సంబంధించి ఏడు ప్రదేశాల్లో వార్డుల వారీగా బూత్ కమిటీ సభ్యులతోపాటు ముఖ్య కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేశారు. అనంతరం రామానగరం, సిద్ధారం, కొత్తూరు, రేజర్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పూలు చల్లి హారతులిచ్చి స్వాగతం పలికారు. నామా, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో సుభిక్షంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో సత్తుపల్లి నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన నామాను గెలిపించుకోవడం ద్వారా జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపిస్తా : నామా

సత్తుపల్లి, మే 8 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై పార్లమెంట్‌లో తన వాణిని బలంగా వినిపించి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నామా నాగేశ్వరరావు అన్నారు. కల్లూరు పట్టణంలో లక్కినేని రఘు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.

కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలి

బోనకల్లు, మే 8: ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని, జరగబోయే ఎన్నికల్లో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని బీఆర్‌ఎస్ పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం బోనకల్లులో రావినూతల నుంచి బోనకల్లు వరకు పెద్ద ఎత్తున మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బోనకల్లు సెంటర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్‌లో నామా మాట్లాడారు. ప్రజలకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు కోసం నామా పార్లమెంట్‌లో మొదటి ఓటు వేసి తెలంగాణకు అండగా నిలిచారన్నారు. ఏ పార్టీకి సినీ హీరోలు వచ్చినా ఈ రాష్ట్రానికి కేసీఆర్ పెద్ద హీరో అన్నారు. బీఆర్‌ఎస్ నేతలు కొండబాల కోటేశ్వరరావు, లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.. కారు గుర్తుపై ఓటు వేసి నామాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రజలకు అండగా నిలుస్తా..

చింతకాని, మే 8: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తకు, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలో నాగులవం

సత్తుపల్లి టౌన్ : మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

సత్తుపల్లి టౌన్ : మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

చింతకాని : మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

మధిర : సిరిపురంలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు

రఘునాథపాలెం : 2వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మధిర పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న నామా తనయుడు పృథ్వీ

ముదిగొండ : ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కొండబాల కోటేశ్వరరావు

తిరుమలాయపాలెం : తిప్పారెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎర్రుపాలెం : అయ్యవారిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చింతకాని : నేరడలో ప్రచారం నిర్వహిస్తున్న రమేశ్, కోటయ్య, వెంకటప్రసాద్, నాయకులు

బోనకల్లు మాట్లాడుతున్న వద్దిరాజు, నామా

ఖమ్మం రోడ్‌షోలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం రూరల్ : ఇంటింటి ప్రచారంలో బుర్రా మహేష్, పార్టీ నాయకులు

46వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిమ్మపూడిలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ గుత్తా రవి

చలో జరిగిన రోడ్‌షో, బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో తెలంగాణకోసం తొలి ఓటు వేశానని, మళ్ళీ మరొక్కసారి ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా మండల ప్రజలు ఆశీర్వదించాలని ఆయన అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌కు అభివృద్ధి, సంక్షేమం పట్టవని అన్నారు.

ఖమ్మం/ రఘునాథపాలెం, మే 8: ఈ లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలిపించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. గత కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ నేతలు ఖమ్మం నియోజకవర్గంలో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ఖమ్మం 44, 45, 49, 50, 51 డివిజన్లలో నిర్వహించిన రోడ్‌షోలలో మాజీ మంత్రి అజయ్ మాట్లాడారు. ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చిన కాంగ్రెస్.. ఆ తరువాత వాటిని అమలుచేయడంలో విఫలమైందని విమర్శించారు. అందుకని ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం 46వ డివిజన్‌లోనూ, రఘునాథపాలెం మండలంలోనూ బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు అధిక మెజార్టీ అందించాలని కోరారు.

తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం

మధిర, మే 8: తండ్రి గెలుపు కోసం తనయుడు బుధవారం మధిర పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ కుమారుడు పృథ్వీ స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

నామాను గెలిపించండి : జడ్పీ చైర్మన్

మధిర, మే 8: మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో బుధవారం ముఖ్యనాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కమల్‌రాజు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు.

పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు 'నామా'దే

ముదిగొండ, మే 8: పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు నామా నాగేశ్వరరావుదే అని బీఆర్‌ఎస్ నాయకుడు కొండబాల కోటేశ్వరరావు అన్నారు. నామా విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం మండల కేంద్రంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలు, దుకాణాల వద్ద ప్రచారం నిర్వహించి నామాకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

తిరుమలాయపాలెం, మే 8: నామా విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని తిప్పారెడ్డిగూడెంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఎర్రుపాలెం మండలంలో..

ఎర్రుపాలెం, మే 8: మండల పరిధిలోని అయ్యవారిగూడెం, వెంకటాపురం, రాజుపాలెం, నారాయణపురం, కండ్రిక తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రచారంలో నామాను గెలిపించాలని కోరారు.

నామా గెలుపు కోరుతూ ప్రచారం

చింతకాని, మే 8 : నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ మండల బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం నాగులవంచ, నేరడ, ప్రొద్దుటూరు, నాగిలిగొండ, సీతంపేట, జగన్నాధపురం, నామవరం తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నామాను గెలిపించాలి

మధిర, మే 8: మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి నామాను గెలిపించాలని కోరారు. బూత్‌లెవల్ నాయకులు కష్టపడి పనిచేసి నామా గెలుపునకు కృషి చేయాలన్నారు.

వేంసూరు, మే 8: ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి సూచించారు. బీఆర్‌ఎస్ నాయకుడు జూబిశెట్టి కోటేశ్వరరావు నివాసంలో నాయకులతో మాట్లాడారు.

కొణిజర్ల, మే 8 : ఉప్పలచలక గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి నామాను గెలిపించాలని కోరారు.

కారేపల్లి, మే 8 : మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి నామా కారు గుర్తును చూపించి ఓటు అభ్యర్థించారు.

నామా గెలిస్తేనే సమస్యలు పరిష్కారం
మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం, మే 8: బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా గెలిస్తేనే ఈ ప్రాంత సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని హైదర్‌సాయిపేట, పడమటి తండ, జల్లేపల్లిలో బుధవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఖమ్మం రూరల్, మే 8: మరోసారి మోసపు, మాయమాటలకు మోసపోవద్దని బీఆర్‌ఎస్ నాయకుడు బీ మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి మండలంలోని గుర్రాలపాడు, ఆయా కాలనీల్లో స్థానిక పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు.

బీఆర్‌ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

కప్పలబంధం సీనియర్ నాయకులు పార్టీలోకి ఆహ్వానిస్తున్న నామా

అశేషజనంతో కిక్కిరిసిన వీఎం బంజర

పెనుబల్లి, మే 8 : కల్లూరు మండలం కప్పలబంధం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శీలం సత్యానారాయణరెడ్డి బుధవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపుకు కృషి చేస్తానని నరసింహారెడ్డి అన్నారు.

రోడ్ షోనా.. బహిరంగ సభా?

పెనుబల్లి, మే 8 : ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు రోడ్‌షో బుధవారం రాత్రి పెనుబల్లి మండలవ్యాప్తంగా వీఎం బంజర రింగ్‌సెంటర్‌లో జరిగింది. రోడ్ షోకు కార్యకర్తలు, అభిమానులు, బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పథకాలు అందుకున్న లబ్ధిదారులు హాజరుకావడంతో బహిరంగ సభను తలపించింది.

తలసేమియా నిర్మూలనకు కృషి చేద్దాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తలసేమియా పిల్లలతో మంత్రి తుమ్మల

ఖమ్మం సిటీ, మే 8: తలసేమియా నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ప్రపంచ తలసేమియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా సికిల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యుడు కూరపాటి ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల తల్లిదండ్రులకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ సొసైటీ సేవలతో పాటు, సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి మీ వంతు కృషి చేయాలన్నారు. ఫైర్ రవి, జబర్దస్త్ ఫేమ్ మొగిలి, మాయాద్వీపం ఫేమ్ నాగేందర్ ఐఎంఏ హాల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ కమర్తపు మురళి, జావెద్ పాషా, చావా నారాయణ, సైదుబాబు, నాగేశ్వరరావు, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ యశ్మత పాల్గొన్నారు.

విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ వి.పి గౌతమ్

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మే 8: ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ అధికారుల విధుల నిర్వహణపై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందశాతం పోలింగ్ సిబ్బంది విధులకు హాజరు కావాలన్నారు. పోలింగ్ సామాగ్రి తీసుకొనుటకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌తో పాటు, వెల్ ఫేర్ కిట్ అందజేస్తున్నామన్నారు. సోమశేఖరశర్మ, సన్యాసయ్య, అరుణ, వెంకటేశ్వర్లు, మాధవరావు, ఎస్కే. రహమత్‌అలీ, పాపాలాల్, మంగ్యానాయక్, రంజాన్, జీవిఎస్‌ఎం రావు, యాదగిరి, మన్సూర్, విజయ్, నాగేశ్వరరావు, సుచరిత, ఉమాదేవి, వీరస్వామి, రంగారావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెనుబల్లి, మే 8: మండలంలోని సెక్టర్–12 పరిధిలో ఉన్న వీఎం బంజర, గంగిదేవిపాడు, తాళ్లపెంట, బ్రహ్మాలకుంట, కర్రాలపాడు, టేకులపల్లి గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను సెక్టార్ ఆఫీసర్ ప్రసాదరావు బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం –2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ రాజేష్,** S/o : **సక్రమ్, వయస్సు :** 24సం॥లు, వృత్తి : కూలీ, **నివాసం :** ఇ.నెం.2-5-588/6/జి/5/ఎ, మోతీనగర్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈక్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం జాయింట్ సబ్‌రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఏవార్డునకు మరియు బ్లాకునకు చెందనటువంటి ఖమ్మం సర్వే నెం. 112 మిం.లో ప్లాటు నెం. 72, **డాక్యుమెంట్ నెం. 11323/2016,** ఖాళీ స్థలం విస్తీర్ణము : 166–66 చ॥గ॥ = 139–34 చ॥మీ॥ గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** ప్లాటు నెంబరు : 101, **పడమర :** 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెంబరు : 73, **దక్షిణము :** ప్లాటు నెం, 71

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★ I, **MOHAMMAD JAFFAR** (OLD NAME) R/O. H.NO.1-3-40, BUDIDAGADDA, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA.CHANGED MY NAME AS **MOHAMMAD JAFFAR QURESHI** (NEW NAME), S/O MOHAMMAD NANHE SAHEB.
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ సైదులు,** S/o : నానిక, **వయస్సు :** 44సం॥లు, వృత్తి : వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం. 8-611, బోనకల్ గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, ఖమ్మం జిల్లా పరిషత్ మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని బోనకల్ మండల పరిషత్ బోనకల్ గ్రామపంచాయితీ బర్లశివ బజార్ పరిధిలోని గల ఇంటి నెం 8-61/1 అసెస్మెంట్ 1405 నందు 113.88 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం. 1139/2024** నందు 4 గదులు ఆర్‌సిసితో 240 చ॥అ॥ గా గల నివాస గృహం యింయు జతపర్చిన ప్లాను ప్రకారంగా గల దానికి హద్దులు : **తూర్పు :** బానోత్ జ్వాల నివాస గృహం, **దక్షిణము :** దరావత్ వెంకటేశ్వర్లు నివాస గృహం, **పడమర:** బానోత్ శ్రీను గారి నివాస గృహం, **ఉత్తరం :** గ్రామపంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

జడ్పీ చైర్మన్‌ను కలిసిన శ్రీనివాసరావు

ఎర్రుపాలెం, మే 8: బీఎస్‌పీ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న గద్దల శ్రీనివాసరావు ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు సమక్షంలో ఇటీవల బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం జడ్పీ చైర్మన్ కమల్‌రాజును కలిశారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. నామా గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.

మాజీ బిషప్ బాలాకు వీడ్కోలు

ఖమ్మం రూరల్, మే 8: మండలంలోని కరుణగిరి బిషప్ ఉడుముల బాలాకు ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం మండలంలోని నాయుడుపేట బిషప్ గృహంలో జరిగిన సన్మాన సభకు ప్రస్తుత బిషప్ డాక్టర్ నగిలి ప్రకాశ్ హాజరై బాలాను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాదరాజు, సుధాకర్, విజయ్, ఐజాక్, శౌరీ, స్లేవన్నా, పాథర్స్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వైరారూరల్, మే 8 : వైరా మండలం గరికపాడు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త సుంకర నాగభూషణం ఇటీవల మృతిచెందాడు. బుధవారం అతడి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఆ పార్టీ నాయకులు రూ.10 వేలు సాయం చేశారు. అతడి ఇంటికెళ్లి ఆ సొమ్మును కుటుంబసభ్యులకు అందజేశారు.

రంగిశెట్టి బ్రహ్మయ్య మృతికి సంతాపం

ఎర్రుపాలెం, మే 8: ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు సోదరుడు బ్రహ్మయ్య బుధవారం మృతిచెందాడు. బీఆర్‌ఎస్ మండల నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, శీలం కవిత, రామకోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, బాల రాఘవరెడ్డి, సాంబశివరావు, పవన్, శిరీష, కిశోర్‌బాబు, భాస్కర్ ఉన్నారు.

గోశాలకు దాణా వితరణ

ఖమ్మం వ్యవసాయం, మే 8: స్తంబాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం గోశాలకు దాణా వితరణ చేశారు. బుధవారం సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన స్థానిక దాల్‌మిల్ యజమానులు, గో ప్రేమికుల ద్వారా సేకరించిన రూ. 50వేల విలువ గల గోదాణాను గొల్లగూడెంలోని ఓం శ్రీకృష్ణ గోశాలకు వితరణ చేశారు.

సామేలు కుటుంబానికి పరామర్శ

బోనకల్లు, మే 8: మండలంలోని కలకోట గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు కనకయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఆనందరావు తండ్రి వెంగళ సామేలు ఇటీవల మృతిచెందారు. బుదవారం జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఎఫ్‌సీఐకి బియ్యం అప్పగించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ఖమ్మం, మే 8: 2023 – 24 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ మిల్లింగ్ కోసం కేటాయించిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి సీఎంఆర్ నిబంధనల మేరకు ఎఫ్‌సీఐకి అందించాలని అదనపు కలెక్టర్ డీ.మధుసూదన్‌నాయక్ సూచించారు. సీఎంఆర్ రైస్ అంశంపై రైస్ మిల్లర్లు, ఎఫ్‌సీఐ అధికారులతో ఐడీవోసీలోని తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎంఆర్ బియ్యం తరలింపులో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి తెలియజేయాలన్నారు. అలాగే, ఈ నెల ఆఖరులోగా మిల్లర్లందరూ తమకు నిర్దేశించిన బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించాలని ఆదేశించారు.

వికలాంగులు, వృద్ధులకు రవాణా సౌకర్యం

కూసుమంచి, మే 8: మండలంలోని వివిధ గ్రామాల్లోని వికలాంగులు, వృద్ధులు 1,580 మంది ఓటు హక్కు వినియోగించుకోవడానికి రవాణా సౌకర్యం కల్పించినట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. 1,079 మంది వికలాంగులు, 501 మంది వృద్ధులు రవాణా సౌకర్యం కావాలని కోరినట్లు తెలిపారు. 58 ఆటోలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

దస్తగిర్ మృతికి సంతాపం

ఖమ్మం, మే 8: ఖమ్మం నగరంలోని ఖిల్లాకు చెందిన ఎండీ దస్తగిర్ మృతికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాళి అర్పించారు. ఖిల్లాలోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

సతీశ్‌కు పరామర్శ

ఖమ్మం, మే 8: ఖమ్మం కార్పొరేషన్ 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ భర్త సతీష్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మాజీ మంత్రి అజయ్‌కుమార్ బుధవారం ఆయనను పరామర్శించారు.

హైకోర్టు న్యాయవాదికి సన్మానం

వైరాటౌన్/ వైరారూరల్, మే 8 : వైరా మండలం గండగలపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులైన హైకోర్టు న్యాయవాది సూర్యదేవర బాలకృష్ణను వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, గ్రామస్తులు బుధవారం సన్మానించారు.

రిజర్వ్ ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి
'ఖమ్మం పార్లమెంటు' ఆర్వో, కలెక్టర్ వీపీ గౌతమ్

కొత్తగూడెం అసెంబ్లీ ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేస్తున్న ఖమ్మం కలెక్టర్ గౌతమ్

మామిళ్లగూడెం, మే 8: లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కోసం కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్‌కు కేటాయించిన రిజర్వ్ ఈవీఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఖమ్మం ఐడీవోసీలో బుధవారం చేపట్టిన ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్‌కు కేటాయించిన ఈవీఎంలలో 19 కంట్రోల్ యూనిట్లు మరమ్మతులకు గురికావడంతో భద్రాద్రి జిల్లాకు చెందిన రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల నుంచి 32 కంట్రోల్ యూనిట్లను కేటాయించినట్లు చెప్పారు. అయితే వాటికి సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేపట్టి.. కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్‌కు రిజర్వ్ చేసినట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో వివిధ పార్టీల నాయకులు సరిపూడి గోపి సందేశ్, చెరుకుపల్లి నాగేశ్వరరావు, నల్లమల సత్యంబాబు, విద్యాసాగర్, అధికారులు రాంబాబు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి..

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పని చేయాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రాలతో కలిసి ఐడీవోసీలో బుధవారం నిర్వహించిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమానమేనని, ప్రతి ఒక్కరికి సమాన అవకాశం ఇవ్వాలని సూచించారు. ఫంక్షన్ హాళ్లు, గోడౌన్లలో తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్‌ఎస్‌టీ చెక్‌పోస్టుల వద్ద పటిష్ట పర్యవేక్షణ ఉండాలన్నారు. జనసమూహ ప్రాంతాలు, వీధులు, గల్లీల్లో తిరుగుతూ ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఫ్లయింగ్ స్క్వాడ్ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. వ్యయ పరిశీలకుడు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి మాట్లాడుతూ.. ఓటర్ల ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. ప్రచార వాహన అనుమతులు తనిఖీ చేయాలన్నారు. మరో వ్యయ పరిశీలకుడు శంకర నంద్ మిశ్రా మాట్లాడుతూ.. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీ–విజిల్ యాప్ ఫిర్యాదులపై స్క్వాడ్ బృందాలతో అధికారులతో సమీక్షించారు. అధికారులు ఏ.శ్రీనివాస్, మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.